విశాలాంధ్ర
→ విశాఖపట్నం
→ అనకాపల్లి
→ అల్లూరి సీతారామరాజు



# ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా వైసీపీ శ్రేణులంతా సిద్ధం కావాలి

విశాలాంధ్ర-యలమంచిలి/ రూరల్ : యలమంచిలి పట్టణ, మండల స్థాయి వార్డు, గ్రామ సచివాలయం కన్వీనర్ల విస్తృత స్థాయి సమావేశం బుధవారం నాడు నియోజకవర్గ కేంద్రంలో గల గుబ్బప్ప కళ్యాణ మండపంలో ఎమ్మెల్యే యూ.వి.రమణ మూర్తి రాజు(కన్నబాబు) అధ్యక్షతన ప్రజా ప్రతినిధులు, వైసీపీ సీనియర్ నాయకులు, పార్టీ శ్రేణులు అందరితో కలిసి జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణ,మండలాలలో గల సచివాలయాలన్నింటికి ఒక్కో సచివాలయానికి ముగ్గురు కన్వీనర్లును రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు నియమించడం జరిగిందన్నారు. అని అలానే ముగ్గురిలో ఒకరు మహిళా కన్వీనర్ ఉంటారని సభకు అధ్యక్షత వహించిన ఎమ్మెల్యే సమావేశం ముఖ్య ఉద్దేశాన్ని వైసీపీ శ్రేణులకు సవివరంగా తెలియపరచడం జరిగినది. ఈ కన్వీనర్లు వచ్చే 2023, జనవరి నెల 1వ తేదీ నుంచి రాష్ట్ర ప్రభుత్వం పెంచనున్న పింఛన్లను మొదలు అన్ని పథకాలును పొందుతున్న లబ్ధిదారుల ఇళ్ళకు గృహ సారథులు, వాలంటీర్లతో కలిసి వెళ్ళి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు సవివరంగా చెప్పడంతో పాటు వారి మద్దతు ప్రభుత్వానికి అందజేయాలని, సీఎం వైయస్ జగన్‌కి మద్దతు కూడకట్టడంతో పాటు వచ్చే 2024 ఎన్నికల్లో వైసీపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తోట కృష్ణవేణి, ఎంపీపీ బోదెపు గోవింద్,మున్సిపల్ వైస్ చైర్మన్లు బెజవాడ నాగేశ్వరరావు, అరేపు గుప్తా, వైసిపి జెడ్పిటీసీ పట్టణ, మండల అధ్యక్షులు బొద్దపు ఎర్రయ్యదొర, కొల్లి త్రినాథ్, కౌన్సిలర్లు, సర్పంచ్ లు,ఎంపిటిసిలు, వైసీపీ సీనియర్ నాయకులు సేనాపతి రాము, కర్రి శివ, పిల్లా త్రినాథ్, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయ కన్వినర్‌ల అంటే అధికారం కాదు బాధ్యత : ఎమ్మెల్యే ముత్తంశెట్టి

విశాలాంధ్ర - ఆనందపురం : ఆనందపురం మండల పరిషత్ కార్యాలయంలో మాజీ మంత్రి భీమిలి నియోజక వర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాస రావు, మాజీ మంత్రి భీమిలి నియోజక వర్గం పరిశీలకులు వసుపులేటి బాలరాజు, ఆధ్వర్యంలో నూతనంగా నియమించిన కన్వినర్‌ల వాలంటీర్లతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. సమావేశంలో బాగంగా కన్వినర్ లకు వాలంటీర్లుకు వారు చేయబోయే విది విధానాలపై తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. కార్యక్రమంను ఉద్దేశించి అవంతి శ్రీనివాసరావు మాట్లాడుతూ పార్టీలో ఏ పదవులు అయినా స్థాయిలో తేడా ఉండొచ్చు ఏమో గాని ఇది

అధికారం కాదు బాధ్యత తో కష్టపడి పని చేసి ప్రభుత్వం అందించే పథకాలు తో పాటు ప్రభుత్వం చేసే మంచి పనులను ప్రజల్లోకి తీసుకొని వెళ్ళడానికి మనమంతా కార్యకర్తలులా పని చేయడానికే గాని పెత్తనం చేయడానికి కాదు అన్నారు. మన లక్ష్యం ఒకటే అయి ఉండాలి అది కూడా విజయ కేతనంతో వైయస్సార్ సిపి జెండా రాబోయే ఎన్నికల్లో ఎగరాలి అని పేర్కొన్నారు. ద గాంధిజీ కలలు కన్న స్వరాజ్యం జగనన్న తోనే సాధ్యం అనేలా సచివాలయం వ్యవస్థ ను తీసుకొచ్చి ప్రజల వద్దకు పాలనను తీసుకురావడం గొప్ప విషయం అని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లవ రాజు, తాసిల్దార్ లోకవరపు రామారావు, ఇంచార్జ్ ముత్తం శెట్టి మహేష్, ఆనందపురం మండలం వైసిపి అధ్య క్షులు బంక సత్యం, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటరావు, జడ్పిటిసి వెంకట రావు, వైస్ ఎంపీపీలు పాండ్రంకి శ్రీను, బోట్టా. రామకృష్ణ, మాజీ గ్రంథాలయ చైర్మన్ మణిశంకర్ నాయుడు, ఎంపీటీసీలు, సర్పంచులు, సచివాలయం కన్వీనర్లు, సోషల్ మీడియా ఇంచార్జ్ భాగం స్వాతి సుధాకర్, సచివాలయం ఉద్యోగులు వాలంటీర్లు పాల్గొన్నారు,

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర - రాంబిల్లి : రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుం డా వారి అవసరాలను గుర్తించి వారు అభివృద్ధి చెందాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి లక్ష్యమని యలమంచిలి ఎమ్మెల్యే యూ.వి.రమణమూర్తి రాజు(కన్నబాబు)అన్నారు. బుధవారం నాడు కన్నీళ్ల రాంబిల్లి మండల పరిధిలోని మామిడివాడ గ్రామంలో గల రైతు భరోసా కేంద్రం వద్ద ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైసీపీ ప్రభుత్వ హయాంలో సీఎం జగన్ మోహన్ రెడ్డి రైతుల సంక్షేమం కోసం ఎంతగానో కృషి చేస్తున్నారని అన్నారు. రైతులకు మద్దతు ధర కల్పించడం కోసం ఏర్పాటు చేసిన ఈ వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల,గ్రామ ప్రజా ప్రతినిధులు,ఎ ఈఓ ,వివఎలు, రైతులు పాల్గొన్నారు.

## తొలగించిన పింఛన్లు వెంటనే పునరుద్ధరించాలి

విశాలాంధ్ర - డుంబ్రిగూడ : వివిధ చిన్న చిన్న కారణాలతో తొలగించిన వృద్ధాప్య, వితంతు, వికలాంగుల పింఛన్లను వెంటనే పునరుద్ధరించాలని స్థానిక సిపిఎం మండల ప్రధాన కార్యదర్శి ఎస్ బి పోతరాజు డిమాండ్ చేశారు. బుధవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ విద్యుత్ బిల్లులు 300 యూనిట్లు పైగా ఉపయోగించిన మూడు ఎకరాల భూములు కలిగి ఉండడంతోపాటు కారణాలను చూపి రాష్ట్రవ్యాప్తంగా లక్షలాదిమంది పింఛన్లను ప్రభుత్వం అన్యాయంగా తొలగించడం సరికాదన్నారు. పింఛన్లను పెంచుతున్నామని ఒకపక్క ప్రచారం చేయడంతో పాటు మరోపక్క వివిధ కారణాలను చూపి అక్రమంగా తొలగిస్తున్నారని విమర్శించారు. దీనివల్ల లక్షలాదిమంది వయోవృద్ధులు, వికలాంగులు, వితంతువులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం అందించే పింఛన్లు పైనే ఆధారపడి జీవిస్తున్న కొంతమందికి , వాటిని తొలగించడం వల్ల వారి పరిస్థితి మరింత దైన్యంగా మారే పరిస్థితి ఉంటుందని చెప్పారు. తక్షణమే తొలగించిన పింఛన్లను పునరుద్ధరించాలని, లేనివక్షంలో ఆందోళన చేపడుతామని ఆయన హెచ్చరించారు.

## ఘనంగా ఉరుకూటి చందు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర గాజువాక సిటీ : క్యాంపు కార్యాలయంలో 70వ వార్డు కార్పొరేటర్ ఉరుకూటి రామచంద్రరావు (చందు ) జన్మదిన వేడుకలను ప్రజాప్రతినిధులు, మధ్య ఘనంగా జరుపుకున్నారు. గాజువాక ప్రైవేట్ స్కూల్ అసోషియేషన్ జిప్సా అధ్యక్షులు వి.భాస్కర్‌రావు, కార్యదర్శి బి. శ్రీనివాస్, కోశాధికారి డి.శ్రీనివాస్, జగ్గారావు, గాయత్రీ స్కూల్ శ్రీనివాస్ ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## అర్హులకు అన్యాయం జరగదు

### ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు

విశాలాంధ్ర - కె.కోటపాడు : వివిధ సాంకేతిక లోపాలతో అర్హులై ఉండి పథకాలు మంజూరు కాలేని వారికి తప్పకుండా ఈ ప్రభుత్వం న్యాయం చేయడం జరుగుతుందని ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు అన్నారు. బుధవారం కొండ్రవు వాని పాలెం, రామచంద్రపురం, బత్తివానిపాలెం గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ మూడు సంవత్సరాల కాలంలో కింతాడ పంచాయతీలో 16 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశామని అన్నారు.జలజీవన్ మిషన్ ద్వారా రూ.2.34 కోట్ల రూపాయలతో ఇంటింటికి కుళాయిలు ఏర్పాటు చేశామన్నారు. ఇందుకోసం 20 వేల లీటర్ల నీటి సామర్థ్యం గల ట్యాంకులు ఏర్పాటు చేశామని అన్నారు. గృహ నిర్మాణ పథకంలో 60 మంది లబ్ధిదారులకు ఇల్లు మంజూరు చేసామన్నారు. గ్రామంలో మిగిలిపోయిన సిసి రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఈర్లే అనురాధ, ఎంపీపీ రెడ్డి జగన్మోహన్, సర్పంచ్ బండారు ముత్యాల నాయుడు, దొగ్గ ఉమా శంకర్ వైసీపీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠాలు నేర్చుకుంటున్న పెద్ద అగ్రహారం విద్యార్థులు

విశాలాంధ్ర - జీకేవీధి : జీకేవీధి మండలం జీకేవీధి పంచాయతీ పెద్ద అగ్రహారం పాఠశాలలో మూడేళ్లుగా ఉపాధ్యాయుడిని నియమించకపోవడంతో పలు పత్రికలు వార్తలు ప్రచురించగా ఎట్టకేలకు పెద్ద అగ్రహారం పాఠశాలకు ఉపాధ్యాయుని నియమించడంతో పెద్ద అగ్రహారం విద్యార్థులు పాఠాలు నేర్చుకుంటున్నారని మాజీ జిల్లా టిఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి ముక్కలి కళ్యాణి పేర్కొన్నారు. ఈ సందర్భంగా జీకేవీధి పాత్రికేయులకు పేరుపేరున అభినందనలు తెలియజేస్తున్నామన్నారు. ఈ నూతన సంవత్సరం సందర్భంగా చిన్న అగ్రహారం పెద్ద అగ్రహారం విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్, స్వీట్‌లను పంపిణీ చేశారు. అలాగే చిన్న పెద్ద అగ్రహారంలో పాఠశాలల షెడ్‌లు నిర్మాణానికి ఆర్థిక సహాయం అందించిన దాతలందరికి పేరుపేరున ఆయా గ్రామాల ప్రజలు కృతజ్ఞతలను తెలియజేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చిన్న అగ్రహారం, పెద్ద అగ్రహారం పాఠశాలలకు పాఠశాల భవనాలు నిర్మించాలని కోరారు.

## ఎంఎల్‌హెచ్‌పి శివరాణికి ఘన సన్మానం

విశాలాంధ్ర - నాతవరం : నాతవరం మండలం చమ్మచింత ఆరోగ్య కేంద్రంలో ఎంఎల్‌హెచ్‌పిగా పని చేస్తున్న శివరాణి పాయకరావుపేట మండలం కేశవరంకు బదిలీ కావడంతో ఆమె సేవలను గుర్తించిన చమ్మచింత గ్రామస్తులతో కలిసి గ్రామ యువకుడు పి.నానాజీ ప్రత్యేక శ్రద్ధతో ఘనంగా శాలువతో సన్మానించారు. అనంతరం చమ్మచింత గ్రామ ప్రజలకు వైద్యపరమైన సేవలు అందించిన శివరాణి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ జ్యోతిబాబు, నాగదేవి, అనూష, జ్యోతిబాబు, భూలక్ష్మీ పాల్గొన్నారు.

## ప్రైవేట్ స్కూళ్ల సమస్యలపై డీఈఓతో భేటీ

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : ప్రైవేట్ స్కూళ్ల సమస్యలపై బుధవారం జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీమతి పి.చంద్ర కళ ను రాష్ట్ర ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ చైర్మన్ వి.సుందరాం తో కలిసి జిప్సా , జిల్లా అప్స బృందం కలిసి పలు సమస్యలు పై చర్చించారు. ప్రధానంగా ఎల్ కేజీ, యూకేజీ ల గుర్తింపుపై చర్చించారు. ఆమె సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో జిప్సా అధ్యక్షుడు వి.భాస్కరరావు, కార్యదర్శి బి.శ్రీనివాస్, కోశాధికారి డి.శ్రీనివాస్ అప్స జిల్లా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన సోమశేఖర్ పాల్గొన్నారు.

## 581 మందికి కొత్త పెన్షన్ మంజూరు

విశాలాంధ్ర - చింతపల్లి : మండలంలోని మరో 581 మందికి కొత్త పెన్షన్లు మంజూరు అయ్యాయని ఎంపీడీవో లాలం సీతయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కొత్తగా మంజూరైన పెన్షన్లను జనవరి నెల నుంచి అందించేందుకు చర్యలు చేపట్టామన్నారు. గతంలో అర్హులై ఉండి తమకు పెన్షన్ రావట్లేదని దరఖాస్తు చేసుకున్న వారందరికీ ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులైన వారందరికీ పెన్షన్ మంజూరు అయ్యాయని, అదేవిధంగా మండలంలో ప్రస్తుతం పెన్షన్ పొందుతున్న వారిలో పెన్షన్ రద్దు చేయడం జరిగిందని జరుగుతున్న ప్రచారంలో నిజం లేదని ఆయన తెలిపారు.

## ఘనంగా సీపీఐ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర - మాకవరపాలెం : సీపీఐ 98వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మాకవర పాలెం మండలం జంగాలపల్లి ఎస్సీ కాలనీలో సీపీఐ మండల సెక్రటరీ పోలువర్తి తాతబ్బాయి ఆధ్వర్యంలో బుధవారం సీపీఐ జెండాను సీపీఐ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తాతబ్బాయి మాట్లాడుతూ దేశ రాజకీయ యవనికపై విప్లవ కెరటమై ఎగసిన అరుణ కేతనం, త్యాగాలతో పునీతమై పోరాటాలతో పదునెక్కిన కష్టజీవుల ఆయుధం ప్రజా సమస్యల పరిష్కారానికి పాలకవర్గంపై నిరంతరం పోరాటాల బావుటగా జనం గుండెల్లో చెరగని ముద్ర వేసుకొని దున్నేవాడికే భూమి నినాదంతో లక్షలాది ఎకరాలు పేదలకు పంపిణీ చేయడం, బ్యాంకుల జాతీయకరణలో కీలక భూమిక వహించిన, ప్రభుత్వ రంగ సంస్థల ఏర్పాటులో అగ్రగామిగా నిలిచిన భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 98వ వ్యవస్థాపక దినోత్సవం నేడు మనం జరుపుకోవడం సంతోషదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఎత్తుల చిన్నరాజు, గోరిట్ల మరిడయ్య, ఉల్లంపర్తి బంగారయ్య, ఎత్తుల శ్రీను పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో విశాఖ నగరంలోని ప్రతి వార్డును అభివృద్ధి పథంలో ముందంజలో ఉంచడమే ప్రథమ కర్తవ్యమని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. బుధవారం ఆమె నాలుగవ జోన్ 30వ వార్డు పరిధిలోని సాలిపేట వద్ద పలు అభివృద్ధి పనులకు దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్, వార్డు కార్పొరేషన్ కోడూరు అప్పల రత్నంతో, సీనియర్ నాయకులు సత్యనారాయణ కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ దక్షిణ నియోజకవర్గ పరిధిలోని రెల్లివీధి తాడివీధి సాలిపేట తదితర ప్రాంతాలలో సుమారు రూ. 28.46 లక్షల వ్యయంతో గడపగడపకు మన ప్రభుత్వం నిధుల నుండి బిటి రోడ్లు సీసీ రోడ్లు కాలువలు పనులతో పాటు కమ్యూనిటీ హాలు మరమ్మత్తులు చేపట్టేందుకు పనులను ప్రారంభించామన్నారు. అంతేకాకుండా వార్డులో మౌలిక వసతులైన త్రాగునీరు విద్యుత్తు పారిశుధ్యం తో పాటు మరిన్ని మౌలిక వసతులు జీవీఎంసీ నిధుల నుండి కేటాయించామని తెలిపారు. అనంతరం దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు మాట్లాడుతూ దక్షిణ నియోజకవర్గం పరిధిలో అభివృద్దే ధ్యేయంగా ఈ ప్రభుత్వం పని చేస్తుందని, సంక్షేమ పథకాలలోనూ అభివృద్ధి పథకాలలోనూ రాజీ లేకుండా పనిచేస్తుందన్నారు. జీవీఎంసీ నిధులతో పాటు గడపగడపకు మన ప్రభుత్వం నిధులు శాసన సభ్యుల నిధులతో దక్షిణ నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహన ఇంజనీర్ డివి రమణమూర్తి, వైఎస్ఆర్సిపి వార్డు అధ్యక్షులు దశవంతులు, వార్డ్ సచివాలయం సెక్రటరీలు, వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

## స్వర్గీయ ద్రోణంరాజు కు ఘన నివాళులు

విశాలాంధ్ర - గోపాలపట్నం : గ్రేటర్ విశాఖ సిరిపురం జంక్షన్ లో స్వర్గీయ ద్రోణం రాజు సత్యనారాయణ గారి 17వ వర్ధంతి సందర్భంగా జీవీఎంసీ కోఆప్షన్ మెంబర్ బెహరా భాస్కరరావు ద్రోణంరాజు సత్యనారాయణ గారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కంపర సత్తిబాబు, నీలాపు శ్రీనివాస్ రెడ్డి, గొంతిన నాగరాజు వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ట్యాబులను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - పెందుర్తి : జీవీఎంసీ టిడిపి ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాసరావు, పెందుర్తి పాత ఊరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు ట్యాబులను బుదవారం పంపిణీ చేసారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు అందజేసిన ట్యాబులను విద్య నేర్చుకోవడానికే ఉపయోగించాలని, తల్లి దండ్రు లందరూ విద్యాం కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, స్కూల్ కమిటీ సభ్యులు, టీడీపీ నాయకులు పీలా జితేంద్ర, పెంటకోట రాజేంద్రప్రసాద్, కర్రి కుశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

హుకుంపేట : మండల పరిధిలో గల సుకూరు పంచాయతీ సుకూరు బాలుర ఆశ్రమ పాఠశాలలో బుధవారం స్థానిక సర్పంచ్ ధనసాని సత్యవతి చేతుల మీదుగా 8వ తరగతి చదువుతున్న 49 మంది విద్యార్థులకు ట్యాబ్ లను అందజేశారు.ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో ఆమె మాట్లాడుతు ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తీర్చిదిద్దుతున్నారని, విద్యార్థులకు అనేక సంక్షేమ పథకాలు పెట్టి దేశంలోనే మొట్ట మొదటి సారిగా కార్పొరేట్ స్కూల్ కు దీటుగా విద్యార్థులకు ట్యాబ్ లు ప్రవేశపెట్టి విద్యారంగానికి పెద్దపీట వేశారని,విద్యార్థులచేత మరోసారి థాంక్ యు సీఎం మావయ్య అనిపించుకున్నారని అన్నారు. అలాగే విద్యార్థులు ఈ అవకాశాన్ని చక్కగ సద్వినియోగం చేసుకుని విద్యాప్రమాణాలు పెంచుకోవాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బైరాగి మజ్జి,వైసీపీ నాయకులు మురళి, వైస్ సర్పంచ్ లింగమూర్తి, ఉపాధ్యాయలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో అరాచక పాలన సాగుతుంది

విశాలాంధ్ర - పాడేరు : పాడేరు నియోజకవర్గం టిడిపి సీనియర్ నాయకులు బొర్రా నాగరాజు, కోట్టగుళ్ళి సుబ్బారావు, వంజంగి కాంతమ్మ, ఎంవీవి ప్రసాద్ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలో రాష్ట్రానికి ఇదేం ఖర్మ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచకా పాలనా కొనసాగుతుందని, ప్రజా వ్యతిరేఖ విధానాలకు ప్రజలందరూ విసిగి పోయారని, వైసీపీ జగన్ రెడ్డి పాలనలో ఇచ్చేది గోరంతని అభివృద్ధిని పూర్తిగా విస్మరించరాని విమర్శించారు. ఎన్నికలు ఎప్పుడు జరిగిన వైసిపీ జగన్ ప్రభుత్వానికి తగిన గుణ పాఠం తప్పదాన్నారు. అనంతరం పట్టణంలో ర్యాలీ చేశారు. ఈ కార్యక్రమంలో పాడేరు నియోజకవర్గ టిడిపి శ్రేణులు, సర్పంచులు ఉషారాణి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ



విశాలాంధ్ర - పాయకరావుపేట : మండలంలోని పెంటకోట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం అందజేసిన ట్యాబ్‌లను జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ చిక్కాల రామారావు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చేపల నాగమణి, చేపల తాతాజీ, ఉపసర్పంచ్ చిక్కాల వెంకట సత్య సూర్యనారాయణ, పాఠశాల చైర్మన్ గేదెల చిన అప్పల రాజు, హెచ్ఎం ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

## గోదావరి డెల్టాకు డొంకరాయి నీరు



విశాలాంధ్ర - సీలేరు : సీలేరు కాంప్లెక్స్ పరిధిలోని డొంకరాయి జలాశయం నుంచి గోదావరి డెల్టాకు 2700 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్టు ఏపి జెన్‌కో కేంద్ర కార్యాలయం(విద్యుత్ సౌద) ఛీఫ్ ఇంజనీర్(సివిల్) శేషారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రబీ వరినాట్లకు సీలేరు కాంప్లెక్స్ నుంచి నీటిని విడుదల చేయాలని ఇరిగేషన్ అధికారులు కోరారని చెప్పారు. ఏటా రబీ సీజన్‌లో పొల్లూరు జలవిద్యుత్ కేంద్రంలో విద్యుత్ ఉత్పత్తి చేస్తూ 4 వేల క్యూసెక్కులు, డొంకరాయి రిజర్వాయర్ నుంచి నేరుగా 2700 క్యూసెక్కులు మొత్తం 6700 క్యూసెక్కుల నీటిని గోదావరి డెల్టాకు విడుదల చేసేవారమని గుర్తు చేశారు. అయితే ఇటీవల డొంకరాయి పవర్ కెనాల్‌కు గండి పడటంతో పొల్లూరుకు నీటి సరఫరా నిలిచిపోయిందని కానీ గోదావరి డెల్టాకు అత్యవసరంగా నీటిని విడుదల చేయాలని ఇరిగేషన్ అధికారులు కోరడంతో డొంకరాయి జలాశయం నుంచి 2700 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నామని తెలిపారు. ఈ నెల 29 వరకు మొత్తం 16 టిఎంసిల మేర నీటిని విడుదల చేస్తామని సిఈ తెలిపారు. ప్రస్తుతం బలిమెలలో ఆంధ్రా వాటా 33 టిఎంసిలు, డొంకరాయిలో 9.33 టిఎంసిలు, గుంటవాడ జలాశయంలో ఒక టిఎంసి కలుపుకొని మొత్తం 43.33 టిఎంసిల నీరు అందుబాటులో ఉందని ఆయన తెలిపారు. సీలేరు కాంప్లెక్స్ నుంచి ఏటా రబీ సీజన్‌లో గోదావరి డెల్టాకు 40 నుంచి 45 టిఎంసిల నీటిని విడుదల చేస్తుంటామన్నారు. డొంకరాయి పవర్ కెనాల్ గండి పూడ్చే పనులు శరవేగంగా సాగుతున్నాయని, వచ్చే నెల 5వ తేదీ నాటికి కాలువను వినియోగంలోకి తేవడానికి చర్యలు చేపట్టామని చెప్పారు. దీంతో పొల్లూరులో విద్యుత్ ఉత్పత్తి పునఃప్రారంభం అవుతుందని, అక్కడ నుంచి గోదావరి డెల్టాకు 4300 క్యూసెక్కుల వరకు నీరు విడుదల అవుతుందన్నారు.

## 98వ వార్డులో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'

విశాలాంధ్ర - సింహాచలం : గ్రేటర్ విశాఖ ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు 98వ వార్డ్ కార్పొరేటర్ పిసిని వరాహ నరసింహం ఆధ్వర్యంలో, బుధవారం 229 బూత్‌లో పోస్టాఫీసు వీధిలో ఇదేం ఖర్మ ఈ రాష్ట్రానికి అనే కార్యక్రమంలో భాగంగా లో ఇంటి ఇంటికి వెళ్ళి రాష్ట్ర ప్రజలు పడుతున్న ఇబ్బందులు సమస్యల గురించి తెలుసుకోవడం జరిగింది. మహిళ లు అందరూ చెత్త పన్నులు రద్దు చేయాలి, నిత్యఅవసర వస్తువుల ధరలు, కరెంట్ బిల్లులు అధికముగా వస్తున్నాయి, వృద్ధులు రకరకాల కారణాలతో మా పెన్షన్లు తీసివేసారని వాపోయారు , డ్రైనేజి, విధి లైట్లు వెలగడం లేదు అని చేపడం జరిగింది. బి.ఆర్.టి.ఎస్ రోడ్ ను , సింహాచలం దేవస్థానం భూ సమస్య పరిష్కరించాలని సింహాచలం గ్రామంలో ప్రతి ఒక్కరు అడుగుతున్నారు. ఇదేం ఖర్మ మన రాష్ట్ర రాష్ట్రానికి రాష్ట్ర ప్రజలకూలి లిఇదేం ఖర్మ! ఇదేం ఖర్మ! ఈ కార్యక్రమం లో వార్డ్ అధ్యక్షులు పంచదార్ల శ్రీనివాస్, బూత్ ఇంఛార్జిలు గుసిడి అవినాష్, మజ్జి చంద్ర శ్రీనివాస్, బంతి శ్రీనివాస్, లండ కుమార్, కందాల పని మనోహర్, మణిబాబు, తాళ్లపూడి నాగరాజు మరియు స్థానిక మహిళలు తదితరులు పాల్గొన్నారు .

## పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన డీఈఓ

విశాలాంధ్ర - నక్కపల్లి : మండలంలో బుధవారం అనకాపల్లి జిల్లా విద్యాశాఖ అధికారి లింగేశ్వరరెడ్డి గొడిచెర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆకస్మింగా తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీలలో భాగంగా గొడిచెర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. ఫిజిక్స్‌లో పలు ప్రశ్నలు వేసి విద్యార్థులు స్థాయి విశ్లేషించారు. ఆంగ్లములో గ్రామర్ బోధించడం జరిగిందని, ఉపాద్యాకులను పాఠ్య ప్రణాళికలు చైల్డ్ వైఎస్ ఎనాలసిస్ విద్యార్థులు గ్రేడింగులు ఎఫ్ఎ వన్ఎఫ్ ఎటు మధ్య విద్యార్థుల ప్రగతి మొదలగు అంశములపై రికార్డులు పరిశీలించారు. పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు మంచి బోదన అందించి ఉత్తమమైన ఫలితాలను తీసుకురావలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంఇవో డివిడి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్త రేవుపోలవరంలో 'గడపగడపకు మన ప్రభుత్వం'

విశాలాంధ్ర - యస్.రాయవరం : మండలంలోని కొత్త రేవుపోలవరం గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. బుధవారం ఉదయం గ్రామంలో పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రామచంద్రమూర్తి, ఈవోపిఆర్డీ సత్యనారాయణ, సర్పంచ్ మల్లే లోవరాజు, వైసీపీ నాయకులు పోలిశెట్టి పెద ఈశ్వరరావు, అద్దేపల్లి నూకినాయుడు, మాతా గురునాథరావు తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్లు నిలిపివేయటం దుర్మార్గం

విశాలాంధ్ర - జిమాదుగుల : పింఛన్లను నిలిపివేయటం దుర్మార్గమని పింఛన్లు నిలిపివేతతో వికలాంగులు వృద్ధులు వితంతువులు ఇబ్బందులకు గురి అవుతున్నారని నుర్మతి సర్పంచ్ తల్లే సూరిబాబు అన్నారు. నుర్మతి సచివాలయంలో బుధవారం గ్రామ సభను నిర్వహించారు. పంచాయతీలో 19 పింఛన్లను నిలిపివేయటం ఏమిటని ప్రశ్నించారు. ఇలా మండలంలో చాలామంది వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు పింఛన్లు ఈ ప్రభుత్వం నిలిపివేసిందని అన్నారు. నిలిపివేసిన పింఛన్లను వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. అలాగే పంచాయతీలో మారుమూల గ్రామాలకు రహదారులు తాగునీటి సౌకర్యం కల్పించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ సతీష్, వైస్ సర్పంచు లక్ష్మి, టిడిపి యూనిట్ ఇన్చార్జి వెంకట్,టిడిపి పంచాయతీ అధ్యక్షులు చిరంజీవి, వార్డు సభ్యులు, సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ

విశాలాంధ్ర - మల్కాపురం : విశాఖ పశ్చిమ ఇంచార్జి ఆడారి ఆనంద్ కుమార్ నాయకత్వంలో 58వార్డు జీవీఎంసీ ఉన్నత పాఠశాల నందు విద్యార్థులకు ట్యాబు లను బుధవారం వార్డు కార్పొరేటర్, స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యులు, టౌన్ ప్లానింగ్ చైర్మన్ గులిగిందాల లావణ్య చేతులు మీదుగా పంపిణి చేయడమైనది. సుమారు 130 విద్యార్థులకు పంపిణి చెయ్యడమైనది. ఈ సందర్భంగా కార్పొరేటర్ గులిగిందాల లావణ్య మాట్లాడుచు ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి వైస్ జగన్మోహనరెడ్డి గారు పేదలకు అందిస్తున్న పథకాలు, విద్య అభిరుద్దికి చేస్తున్న కృషి, భారత దేశం లో ఎ ముఖ్య మంత్రి అమలు జరుపటం లేదని మనసున్న ముఖ్య మంత్రి మన వైస్ జగన్ మోహన్ రెడ్డి అని తెలిపారు ఈ సందర్భంగా విద్యార్థుల తల్లితండ్రులు ముఖ్య మంత్రి వైస్ జగన్ మోహన్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు.కార్యక్రమం లో వార్డు అధ్యక్షులు గులిగిందాల కృష్ణ, హెడ్ మాస్టర్ లక్ష్మన్, ప్రకాష్ మాస్టర్, పెద్దాడ రమణ, నారాయణ రెడ్డి, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.


ప్రాజెక్ట్ అడ్మినిస్ట్రేటర్ మరియు ఎక్స్ అఫ్ఫిసియో జాయింట్ కలెక్టరు
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్, రాజమహేంద్రవరం

నోటిఫికేషన్

తేది : 28.12.2022

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, జలవనరుల శాఖ వారి జి.ఓ.నెం. G.O. RT No.1288, తేది. 25.02.2022ను అనుసరించి ది. 31.05.2024 వరకు మరియు శ్రీయుత జిల్లా కలెక్టర్, అల్లూరి సీతారామరాజు జిల్లా, పాడేరు వారి అనుమతితో ఈ దిగువ తెలిపిన ఉద్యోగములకు నోటిఫికేషన్ జారీ చేయడమైనది. కావున, ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవలసినదిగా కోరడమైనది.

| వ.సం. | పోస్ట్ వివరాలు | ఖాళీలు సం. | వయస్సు | విద్యార్హత | వేతనము | రిమార్కులు |
|---|---|---|---|---|---|---|
| 1. | కంప్యూటర్ ఆపరేటర్ - కం టైపిస్ట్ (ఔట్ సోర్సింగ్) | 12 | 18-42 (01.07.2022 నాటికి) | డిగ్రీ/డిప్లొమా ఇన్ ఎలక్ట్రికల్, డిగ్రీ/డిప్లొమా ఇన్ ఎలక్ట్రానిక్స్, డిగ్రీ/డిప్లొమా ఇన్ కంప్యూటర్స్, డిగ్రీ/డిప్లొమా ఇన్ ఐ.టి. డిగ్రీ/డిప్లొమా ఇన్ ఇన్‌స్ట్రుమెంటేషన్ బి.సి.ఏ/యం.సి.ఏ బీకాం (కంప్యూటర్స్), ఏదైనా డిగ్రీ (కంప్యూటర్స్) | As per G.O. Ms. No.7 Finanace (HR.I-Pig, & Policy) Department, Dt. 17.01.2022 | అల్లూరి సీతారామరాజు జిల్లాకు చెందిన అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు |

సదరు కంప్యూటర్ ఆపరేటర్ కం టైపిస్ట్ (ఔట్ సోర్సింగ్) పోస్టులకు శ్రీయుత జిల్లా కలెక్టర్, అల్లూరి సీతారామరాజు జిల్లా, పాడేరు వారు జారీ చేసిన రోస్టర్ పాయింట్స్ ఈక్రింది విధముగా కలవు.

| వ.నెం. | రోస్టర్ పాయింట్ నెం. | రిజర్వేషన్ కేటగిరి |
|---|---|---|
| 1. | 1 | O.C. (మహిళా) |
| 2. | 2 | S.C. (మహిళా) |
| 3. | 4 | B.C-A. (మహిళా) |
| 4. | 6 | O.C.-PH(VH) (మహిళా) |
| 5. | 7 | S.C. |
| 6. | 8 | S.T. (మహిళా) |
| 7. | 10 | BC.B (మహిళా) |
| 8. | 12 | O.C. (మహిళా) |
| 9. | 14 | B.C-C |
| 10. | 16 | S.C. |
| 11. | 17 | O.C. (మహిళా) |
| 12. | 18 | B.C-D (మహిళా) |

కావున అర్హులైన అభ్యర్థులు తమ దరఖాస్తులను (గెజిటెడ్ అధికారి వారితో అటెస్టెడ్ చేయబడిన విద్యార్హత, స్టడీ ధృవపత్రములు, కుల ధృవీకరణ ధృవపత్రము, నివాస ధృవపత్రము, ఆధార్ కార్డు, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో, శారీరక వికలాంగ సర్టిఫికెట్ & ఇతరములు) లను జత చేసి తేది. 12.01.2023 సాయంత్రం 5.00 గం.ల లోపు ప్రాజెక్ట్ అడ్మినిస్ట్రేటర్, పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్, సి.ఆర్.పి., గెస్ట్‌హౌస్, ధవళేశ్వరం గ్రామం, రాజమహేంద్రవరం రూరల్, పిన్ కోడ్-533125 నందు స్వయంగా అందజేయవలెను.

ఎంపిక విధానము :

| వ.నెం. | ప్రక్రియ | మార్కులు |
|---|---|---|
| 1. | విద్యా అర్హత | 30 |
| 2. | వ్రాత పరీక్ష - కంప్యూటర్ నైపుణ్య పరీక్ష | 60 |
| 3. | ఇంటర్వ్యూ | 10 |

ది. 22.01.2023వ తేదీన కంప్యూటర్ కం టైపిస్ట్ పోస్టుకు అర్హతగల అభ్యర్థులకు వ్రాత పరీక్ష నిర్వహించబడును. తదుపరి వ్రాతపరీక్ష నందు మెరిట్ ఆధారముగా అభ్యర్థులకు కంప్యూటర్ నైపుణ్య పరీక్ష మరియు 1:2 నిష్పత్తిలో ఇంటర్వ్యూలు నిర్వహించబడును. ఎంపిక కాబడిన అభ్యర్థులు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్(భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్, కూనవరం, చింతూరు, ఏటపాక మరియు వి.ఆర్.పురం యూనిట్స్, అల్లూరి సీతారామరాజు జిల్లా నందు పనిచేయవలసి ఉంటుంది.

గమనిక : 1. దరఖాస్తునకు తగిన అర్హత ధ్రువపత్రములు జతచేయని యెడల వారు దరఖాస్తులను తిరస్కరించబడును మరియు ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరములు జరుపబడవు.
2. పై తెలిపిన ఖాళీల సంఖ్య తాత్కాలికమైనది మరియు డిపార్ట్‌మెంట్ అవసరాన్ని బట్టి పెంచడానికి లేదా తగ్గించడానికి అవకాశం ఉంది.
3. అల్లూరి సీతారామరాజు జిల్లాకు చెందిన అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు.

ప్రాజెక్ట్ అడ్మినిస్ట్రేటర్ & ఎక్స్ అఫీసియో జాయింట్ కలెక్టరు, పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్, రాజమహేంద్రవరం

# ఏయూ ప్రగతిలో జర్నలిస్టుల భాగస్వామ్యం

- వీసీ ఆచార్య ప్రసాద రెడ్డి

- ఘనంగా ఎస్ సీ ఆర్ డబ్ల్యూ ఏ డైరీ ఆవిష్కరణ

విశాలాంధ్ర - విశాఖ సిటీ : ప్రజలకూ ప్రభుత్వానికీ వారధిగా వున్న జర్నలిస్టులు ఆంధ్ర విశ్వవిద్యాలయం ప్రగతి కి తమ వంతు పాత్ర పోషించారని, ఏయూ ఉన్నతికి వారు కీలకమైన భూమికను పోషించాల్సి ఉందని ఆంధ్రవిశ్వవిద్యాలయం ఉప కులపతి ఆచార్య పీవీజీడీ ప్రసాద రెడ్డి పేర్కొన్నారు. బుధవారం డాబాగార్డెన్స్ దరి అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో జరిగిన స్మార్ట్ సిటీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన సంవత్సరం 2023 స్వాగత కార్యక్రమంలో వీసీ ముఖ్య అతిథిగా పాల్గొని నూతన సంవత్సరం డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆచార్య ప్రసాద రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టులు సమతూకంగా తమ కథనాలతో సమాజాన్ని మేల్కొలపడంలో బాధ్యత వహించాల్సి ఉందన్నారు. ఫోర్త్ ఎస్టేట్ జర్నలిజం వృత్తిలోకి వచ్చిన వారు నిబద్ధతతో ఉంటూ రాగద్వేషాలకు అతీతంగా కీలకమైన బాధ్యతను నిర్వర్తించాలన్నారు. స్మార్టు సిటీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ చేస్తున్న సేవలను కొనియాడారు. సీనియర్ జర్నలిస్టు నాగనబోయిన నాగేశ్వర రావు(ఎన్ఎన్ఆర్) మాట్లాడుతూ ఏయూ అభివృద్ధి కి ఆచార్య ప్రసాదరెడ్డి కృషిని కొనియాడారు. 2023వ సంవత్సరం జర్నలిస్టులకూ, వారి కుటుంబ సభ్యులకూ మేలు చేయాలని ఆయన ఆకాంక్షించారు. సంస్థ ప్రధాన కార్యదర్శి ఎంవీఎస్ అప్పారావు (శ్రీనివాస్) కార్యదర్శి నివేదికను వివరించారు. ఎస్సీఆర్ డబ్ల్యుఎ వ్యవస్థాపక అధ్యక్షులు బంగారు అశోక్ కుమార్ మాట్లాడుతూ సంస్థ ఆవిర్భావం, సభ్యుల సంక్షేమం కోసం సంస్థ తరపున చేస్తున్న కార్యకలాపాలను వివరించారు. పాత్రికేయుల కోసం పాత్రికేయులు స్వయంగా నడుపుతున్న ఆదర్శ సంస్థ ఎస్సీఆర్ డబ్ల్యుఎ అన్నారు. నిరంతరం పాత్రికేయుల సంక్షేమం కోసం పరితపించే సంస్థగా వారి యోగ క్షేమాలు, కష్ట నష్టాల్లోనూ పాలుపంచుకుంటూ ఎప్పుడూ వెన్నంటే పాత్రికేయ లతోనే ఉంటున్న సంస్థగా ఆయన చెప్పారు. గడచిన హుదూద్, వేధించి వెళ్లిన కోవిడ్ మహమ్మారి వంటి ఉపద్రవాల్లో ఎస్సిఆర్ డబ్ల్యుఎ పలు సేవా కార్యక్రమాలు చేసిందన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతి ప్రదర్శనలు అలరించాయి. భరత ఖండమే నా దేశం అంటూ ఎస్ఎస్వి అపర్ణ ప్రదర్శించిన కూచిపూడి నృత్యంతో పాటూ ఇతర సాంస్కృతిక ప్రదర్శనలూ ఆకట్టుకున్నాయి. సభ్యులకు ఆచార్య ప్రసాదరెడ్డి, ఎన్ఎన్ఆర్, అధ్యక్షులు బంగారు అశోక్ కుమార్లు డైరీలు స్వీట్లు, పండ్లు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియ జేసారు. కార్యక్రమంలోఎస్సిఆర్డబ్ల్యుఎ కార్యవర్గ కార్యదర్శి కాళ్ళ సూర్య ప్రకాష్, కోశాధికారి అశోక్ రెడ్డి, ఉపాధ్యక్షులు నాయుడు, లక్ష్మణ్, పద్మజ, ముఖ్య సలహదారులు కర్రి సత్యనారాయణ, సభ్యులు వినోద్, శ్రీనివాస్, శరత్, సూరిబాబు, శిరీష, రవి, గౌరీ పాల్గొన్నారు.

# హైడ్రో పవర్ ప్రాజెక్ట్ రద్దు చేస్తున్నట్లు ముఖ్య మంత్రి ప్రకటించాలి

విశాలాంధ్ర - అనంతగిరి : మండలం పెదకోట పంచాయతీ రెగులా పాలెం గ్రామంలో సిపిఎం ప్రతినిధి బృందం హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మిస్తున్న అటవీ ప్రాంతాన్ని గ్రామాలను పర్యటించి పరిశీలించారు. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి పి. అప్పలనర్స మాట్లాడుతూ గిరిజన పక్షపాతి అనే ప్రకటించుకొనే ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి గారు గిరిజనుల అభిప్రాయాన్ని గౌరవించి హైడ్రో పవర్ ప్రాజెక్ట్ ను రద్దు చేస్తూ రేపు నర్సీపట్నం లో ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. గిరిజన హక్కులు చట్టాలను ధిక్కరించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మంజూరు చేసిన హైడ్రో పవర్ ప్రాజెక్ట్ పై గిరిజనులు ఉధృత ఉద్యమం నిర్వహిస్తా నారని, హైడ్రో పవర్ ప్రాజెక్టును కార్పొరేట్ సంస్థలైన అదాని కి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుమతి మంజూరు చేయడం తమ రాజకీయ ప్రయోజనాల కోసమేనని మోడీ, జగన్ ప్రభుత్వం పై విమర్శించారు. సెల్ పోన్ టవర్ ఏర్పాటు చేస్తామని మాయమాటలు గిరిజనులకు చెప్పి హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణానికి డ్రోన్ లతో సర్వే నిర్వహించడం మోసపూరితంగా ఉందని, వైసిపి నేతలు దగ్గరా ఉండి హైడ్రో పవర్ ప్రాజెక్ట్ సర్వే కు సహకరించడం తో గిరిజనుల ప్రయోజనాల కంటే జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం తమ వ్యక్తిగత రాజకీయా అవసరాలకు అనుగుణంగా గిరిజనులను వాడుకొడం దారుణం. గిరిజన అస్తిత్వాన్ని ధ్వంసం చేసే నిర్మాణాన్ని కార్పొరేట్ కంపెనీలకు అప్పగించడం రాజ్యాంగ విరుద్ధం. అటవీ హక్కుల చట్టం, పీసా చట్టం పంచాయతీ గ్రామ సభ ఆమోదం లేకుండా గిరిజన సలహా మండలి తీర్మానం లేకుండా రాష్ట్ర ప్రభుత్వం ఏకపక్షంగా ఆధాని కార్పొరేట్ సంస్థలకు హైడ్రో పవర్ ప్రాజెక్టు కేటాయించడాన్ని వ్యతిరేకించాలని, 5వ షెడ్యూల్డ్ ఏరియా నిబంధనలకు విరుద్ధంగా కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాలు వైఖరి అవలంబిస్తున్నారు. 1997 లో నిమ్మలపడు మైనింగ్ కేసులో సుప్రీం కోర్టు తీర్పు ను దిక్కరించడం తగదు. పార్లమెంట్ తో సమాన మైన పీషా గ్రామ సభ ఆమోదం లేకుండా రాష్ట్ర ప్రభుత్వం తన క్యాబినేట్ లో నిర్ణయం చేయడం చట్ట వ్యతిరేకమైన భావాన్ని కల్గిస్తునదని అన్నారు. టి.డి.పి నాయకులు దొన్ను దొర మాట్లాడుతూ గిరిజన హక్కులు చట్టాలు ఉల్లంఘించి నరేంద్ర మోడి జగన్మోహన్ రెడ్డి ఇద్దరూ కలిసి ఆధాని కార్పొరేట్ సంస్థలకు గిరిజనుల భూములు కట్టబెటడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు వీటితోపాటు మండలంలో పెద్ద కోట గుమ్మకోట పంచాయతీ గుజ్జెలి లో కూడా పోరాటం చేస్తామని ఆయన తెలిపారు ఈకార్యక్రమంలో టోకూరు సర్పంచ్ కిల్లో మోస్య సీపీఎం మండల కార్యదర్శి సోమెల నాగులు,వ్ గిరిజన సంఘం అధ్యక్షులు సీవేరి కొండలరావు పాల్గొన్నారు.

## మూలపేటలో ఫ్యామిలీ ఫిజీషియన్ వైద్య శిబిరం

విశాలాంధ్ర - మునగపాక : మండలంలోని మూలపేట గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టా త్మకంగా ప్రవేశపెట్టిన ఫ్యామిలీ ఫిజీషియన్ లో భాగంగా మునగపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బీశెట్టి గంగ అప్పల నాయుడు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఆన్ లైన్‌లో పార్ట్ టైం ఉద్యోగాలు పేరిట మోసగిస్తున్న ముఠా అరెస్ట్

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : టాస్క్‌గేమ్ పేరుతో నగరంలో దుండగులు సైబర్ మోసానికి పాల్పడ్డారు. పార్ట్ టైమ్ ఉద్యోగాల పేరుతో మహిళలకు, యువతకు వల వేస్తూ, వారిని మాయ చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. అలాగే వస్తువులు కొనుగోలు చేస్తే బోనస్ అంటూ ప్రచారం కూడా చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. 78 మంది నుంచి లక్షల్లో నగదు వసూళ్లు చేశారు. బీహార్, రాజస్థాన్‌కు చెందిన ఆరుగురుని పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుల నుంచి 20 సిమ్‌కార్డులు, 26 ఏటీఎం కార్డులు, 30 ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. నిరుద్యోగ సమస్యను ఆసరాగా చేసుకుని కొంతమంది ముఠా యువతను టార్గెట్ చేస్తూ ఆన్ లైన్ లో పార్ట్ టైం ఉద్యోగాల పేరిట మోసాలకు పాల్పడుతున్న ముఠాను విశాఖ పోలీసలు అరెస్ట్ చేశారు. ఆధార్ కోసం వచ్చే వ్యక్తుల వ్రేలి ముద్రలు ఆధారంగా సిమ్ కార్డులు తయారు చేసి రాజస్థాన్ రాష్ట్రంలో బిల్వ జిల్లాకు చెందిన యువకులు ఈ ముఠాలో కీలకంగా అనేకమందిని మోసగించినట్లు విశాఖ నగర పోలీస్ కమిషనర్ సీహెచ్. శ్రీకాంత్ బుధవారం మీడియా సమావేశంలో వెల్లడించారు. విశాఖలో ఈ ముఠా చేతిలో 78 మంది 2.5 కోట్లు నష్టపోయినట్లు పోలీసులు గుర్తించారు. వాట్సప్ లో పార్ట్ టైం జాబ్‌ల పేరిట యువతను టార్గెట్ చేస్తూ లింకులు పంపించి గ్రూపులో జాయిన్ కావాలని వస్తున్న మెసేజ్ లు ఆధారంగానే అనేకమంది మోసపోతున్నట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో డీసీపీ, ఏసీపీలు తోపాటు సైబర్ క్రైమ్ సీఐ భవాని ప్రసాద్‌ను సిపి అభినందించారు.

## ఇళ్ల పట్టాల పంపిణీ

విశాలాంధ్ర - మల్కాపురం : పేదలందరికీ పక్కా ఇల్లు అనే నినాదంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తలపెట్టిన ఇళ్ల పట్టాల పంపిణీ చేపట్టినట్టు 60 వ వార్డు కార్పొరేటర్ పీవీ సురేష్ స్టాండింగ్ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. బుధవారం ఆయన చేతులు మీదుగా బర్మా కాలనీ సుమారు 95 మంది లబ్ధిదారులకు ఇల్లు పట్టాల పంపిణీ చేశారు.

## నేషనల్ లెవెల్ టైక్వాండో, హ్యాండ్ బాల్ పోటీలకు శ్రీప్రకాష్ విద్యార్థులు ఎంపిక

విశాలాంధ్ర - పాయకరావుపేట : స్థానిక శ్రీప్రకాష్‌లో డిగ్రీ చదువుతున్న డి.శ్రీసాయి భాస్కర్ నేషనల్ లెవెల్ టైక్వాండో పోటీలకు, బి.జనార్థన్ హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె.వీర్రాజు తెలిపారు. సాయి భాస్కర్ ఈనెల 16న ఆంధ్రా యూనివర్సిటీలో నిర్వహించిన టైక్వాండో పోటీలలో బంగారు పతకం సాధించి, పంజాబ్‌లో జనవరి 3న జరగనున్న నేషనల్స్‌కు ఎంపికై నట్లు తెలిపారు. విద్యార్థులకు విద్యాసంస్థల అధినేతలు సీహెచ్‌వికె నరసింహారావు, సీహెచ్ విజయ్ ప్రకాష్, వైఎస్ ప్రిన్సిపాల్ సుబ్బారావు, ఫిజికల్ డైరెక్టర్ కృష్ణంరాజు తదితరులు అభినందించారు.

## శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రికి అరుదైన గుర్తింపు

విశాలాంధ్ర - పెందుర్తి : జీవీఎంసీ 93వ వార్డు, నాయుడుతోట వద్ద గల శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రికి జాతీయ స్థాయిలో అరుదైన గుర్తింపు లభించింది. గత కొన్ని దశాబ్దాలుగా ఉత్తరాంధ్ర జిల్లాల ప్రజలకు నాణ్యమైన కంటి వైద్య సేవలు అందించడంలో పేరుగాంచిన శంకర్ ఫౌండేషన్ ఐ హాస్పిటల్ అండ్ ఇన్స్టిట్యూట్ కు కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ శాస్త్రీయ, పారిశ్రామిక పరిశోధన సంస్థగా గుర్తింపునిచ్చింది. దీని ద్వారా నేత్ర వైద్యంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని పరిశోధనల ద్వారా నూతన వరవడులను ఆవిష్కరించుకొనే అవకాశం దక్కించుకుంది. ఈ సందర్భంగా శంకర్ ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ, సీఈఓ కే.బి.ఎన్. మణిమాల మీడియాతో మాట్లాడుతూ సంస్థకు లభించిన గౌరవంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఈ గుర్తిం పుతో ప్రభుత్వ ప్రాజెక్ట్స్, సిఎస్ఐఆర్ ప్రాజెక్ట్స్ నిర్వహించుకునే లభించిందని చెప్పారు. హాస్పిటల్ రీసెర్చ్ డైరెక్టర్ డాక్టర్ తమ్మి నేని రవీంద్ర, డాక్టర్ బీరేంద్ర బిస్వాల్, డాక్టర్.అనిల్ కుమార్, గీతా పావని, సారథ్యంలో పరిశోధనలు సాగిస్తున్నట్లు మణిమాల తెలియచేసారు.

## సర్వసభ సమావేశానికి సకాలంలో హాజరు కావాలి

విశాలాంధ్ర - హుకుంపేట : జనవరి 2వ తేదీ నా జరగబోవు సర్వసభ సమావేశమునకు అందరూ హాజరుకావాలని ఎంపీడీవో ఆర్ వెంకట్రావు తెలిపారు. డిసెంబర్ 26న జరగవలసిన సర్వసభ సమావేశము తగినంత ఎంపీటీసీల కోరం లేనందున వాయిదా పడిందన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కూడా రాజు బాబు అధ్యక్షతన జరగబోవు ఈ సర్వసభ సమావేశమునకు ప్రజాప్రతినిధులు అన్ని శాఖల అధికారులు తప్పకుండా హాజరుకావాలని ఆయన కోరారు.

## బూటకపు ఎన్కౌంటర్ మీద సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

విశాలాంధ్ర - చింతూరు : ఇంద్రవెల్లి ఏరియా కమిటీ కార్యదర్శి అనితక్క, మరో కామ్రేడ్ అశోక్ ఎన్కౌంటర్ బూటకమని గ్రామ సమస్యలు తెలుసు కోవటానికి వెళ్తున్న వారిపై విశ్రాంతి తీసుకునే సమయంలో అక్రమంగా కాల్పులు జరపడం, పట్టుకొనీ చిత్రహింసలకు గురిచేసి అతి కిరాతకంగా చంపటం దానికి బూటకపు ఎన్కౌంటర్ కథ అల్లడం అన్యాయమని భారత కమ్యూనిస్టు పార్టీ మావోయిస్టు భద్రాద్రి కొత్తగూడెం అల్లూరి సీతారామరాజు డివిజన్ కమిటీ తీవ్రంగా ఖండించింది.తేకుమెట్ల ఎన్కౌంటర్ బుటకమని ప్రజా సమస్యలు తెలుసుకోవడానికి వెళుతున్న నాయకులను పట్టుకొని చంపడం పట్ల సెట్టింగ్ జడ్జి తో విచారణ చేయించాలని. మహారాష్ట్ర, తెలంగాణ, చత్తీస్గడ్ ప్రభుత్వాలు ఎన్కౌంటర్ గా నమ్మించడానికి ఆరోపించారు. మావోయిస్టు పార్టీని అంతమందించడానికి అనేక ప్రయత్నాలు జరుగుతున్నాయని, హత్యల్లో ఇదొక భాగమని పోలీసులకు వారికి సమాచారం ఇచ్చిన ఫార్మర్లకు త్వరలోనే బుద్ధి చెప్తామని మావోయిస్టు పార్టీ కార్యదర్శి ఆజాద్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

## పోలీసుల అదుపులో మొబైల్ దొంగలు

విశాలాంధ్ర - అచ్యుతాపురం : మొబైల్ దొంగలను చాకచక్యంగా అదుపులోకి తీసుకున్నట్లు సిఐ వై.మురళీరావు తెలిపారు. బుదవారం అచ్యుతాపురం నాలుగురోడ్ల కూడలిలో అను మానాస్పదంగా తప్పు మార్గంలో నెంబరు ప్లేటులేని ద్విచక్ర వాహనంపై అతి వేగంగా వెల్లడం గమనించిన ట్రాఫిక్ నియంత్రణ పోలీసు సిబ్బంది దొంగలను అదుపులోకి తీసుకుని విచారించారు. మరిన్ని వివరాలు తెలియాల్సి ఉందని సిఐ మురళీరావు తెలిపారు.

## రాష్ట్ర స్థాయి షటిల్ బ్యాడ్మింటన్ పోటీలలో ప్రతిభ

విశాలాంధ్ర - జిమాడుగుల : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కడవ జిల్లా పొద్దుటూరులో డిసెంబర్ 22 నుండి 24 వరకు జరిగిన రాష్ట్ర స్థాయి షటిల్ బ్యాడ్మింటన్ పోటీలలో స్థానిక ఏపిఆర్ బాలుర కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న రీమలి మణికంత సాయి రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం సాధించాడు. ఈ విజయం పట్ల కళాశాల ప్రిన్సిపాల్ పారయ్య, వైస్ ప్రిన్సిపాల్ కృష్ణారావు, పి డి దొన్ను ఆనందం వ్యక్తం చేశారు.

## గత ఏడాది కంటే క్రైమ్ రేట్ తగ్గింది : ఎస్పీ గౌతిమి సాలి

విశాలాంధ్ర - అనకాపల్లి : 2021 కంటే ఈ ఏడాది జిల్లాలో క్రైమ్ రేట్ బాగా తగ్గిందని జిల్లా ఎస్పీ గౌతమిశాలి అన్నారు.2022 సంవత్సరంలో పోలీసుశాఖ సాధించిన ప్రగతి, చేధించిన కేసులు వివరాలను బుధవారం ఎస్పీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. రహదారి భద్రతా చర్యల్లో భాగంగా 2021 సంవత్సరంలో 74 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేయగా 2022 సంవత్సరంలో 2645 కేసులు నమోదు అయ్యాయని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన వారిపై 2022 వ సంవత్సరంలో 7597 కేసులు నమోదు చేయడమైనది ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించిన వారిపై 2021 వ సంవత్సరంలో 2,63,122 ఈ చలానాలు విధించగా 2022వ సంవత్సరం 2 ఈ చలానాలు విధించాలని తెలిపారు.2021 వ సంవత్సరంలో రహదారి ప్రమాదాల్లో 341 కేసులు నమోదయి 347.నిబంధనలు అతిక్రమించిన వారిపై 2021 వ సంవత్సరంలో 2,63,122 ఈ చలానాలు విధించగా 2022వసంవత్సరంలో 2,21,822 ఈ చలానాలు విధించారు.మంది మృతిచెందగా 2022వ సంవత్సరంలో పోలీస్ శాఖ చేపట్టిన భద్రతా చర్యల వల్ల 8% కేసులు తగ్గి 314 కేసులు నమోదు కాగా మృతులు సంఖ్య 4% శాతంగా తగ్గి 333 మంది రోడ్డు ప్రమాదాల్లో మృతి చెందారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (పరిపాలన) బి.విజయభాస్కర్, అనకాపల్లి, పరవాడ, దిశా డీఎస్పీలు బి.సునీల్, పి.శ్రీనివాసరావు, మళ్ల మహేశ్వరరావు పాల్గొన్నారు.

## రాంబాబు కుటుంబాన్ని ఆదుకుంటాం : పిట్ట సురేష్

విశాలాంధ్ర - తగరపువలస : మున్సిపాలిటీ చెత్తను తరలించే లారీతో ప్రమాదానికి గురైన జీవీఎంసీ 1వ వార్డు కొత్తపేటకు చెందిన భవిరిశెట్టి రాంబాబు రెండు కాళ్లు విరిగి సంగివలస అనిల్ నీరుకొండ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయాన్ని తెలుసుకున్న తెలుగుదేశం విశాఖ పార్లమెంటరీ సెక్రెటరీ పిట్ట సురేష్ ఆసుపత్రికి వెళ్లి రాంబాబుని, వారి కుటుంబాన్ని పరామ ర్శించారు. ప్రమాదానికి కారణాలు తెలుసుకొని కుటుంబానికి ఆసరాగా నేనుంటాను అని తెలిపారు. ఈ మేరకు తన వంతు ఆర్థిక సాయంను చేశారు. ఆసుపత్రి వర్గాలను సంప్రదించి ట్రీట్మెంట్ జరుగుతున్న వివరాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమానికి పిట్ట సురేష్ తో పాటు తెలుగుదేశం నాయకులు పిల్ల రాజేష్, పల్లా అప్పలకొండ, పిట్ట శ్రీనివాసరావు, సిద్ధాంతపు వెంకట్రావు మరియు కొత్తపేట రజక సంఘ పెద్దలు కొవ్వాడ అప్పలస్వామి, భవిరిశెట్టి అప్పలకొండ, వేములయ్య, కందివలస దుర్గారావు, పైడిరాజు పాల్గొన్నారు.

## జాతీయ యూనివర్సిటీ టైక్వాండో పోటీలకు రేణుకశ్రీ ఎంపిక

విశాలాంధ్ర - యలమంచిలి రూరల్ : జాతీయ యూనివర్సిటీ టైక్వాండో పోటీలకు యలమంచిలి పట్టణ క్రీడాకారిణి ఎంపికైనట్టు బుధవారం నాడు జిల్లా టైక్వాండో కోచ్ నగిరెడ్డి సత్యనారాయణ మీడియాకు తెలిపారు. సత్య స్పోర్ట్స్ అకాడమీకి చెందిన కొలిమాల రేణుక శ్రీ ఇటీవల ఆంధ్ర యూనివర్సిటీలో జరిగిన ఇంటర్ యూనివర్సిటీ పోటీల్లో బంగారు పతకం సాధించి జాతీయ పోటీలకు ఎంపికైందన్నారు. జనవరి 8వ తేదీన పంజాబ్ రాష్ట్రంలోని అమృత్సర్లో గురునానక్ యూనివర్సిటీలో జరిగే జాతీయ యూనివర్సిటీ టైక్వాండ పోటీల్లో ఆంధ్ర యూనివర్సిటీ తరపున రేణుకా శ్రీ పాల్గొంటుందన్నారు.ఈ సందర్భంగా రేణుకా శ్రీ ని న్యూ ఆంధ్రప్రదేశ్ టైక్వాండో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి.అచ్యుత రెడ్డి, జిల్లా సెక్రెటరీ ఎం.అచ్చంనాయుడు, ఎం.పి.పి బోదెపు గోవింద్, మున్సిపల్ వైస్ చైర్మన్ లు బెజవాడ నాగేశ్వరరావు, గుప్తావట్టణ వైసీపీ అధ్యక్షులు బొద్దపు ఎర్రయ్య దొర తదితరులు అభినందించారు.

## 175 స్థానాల్లోనూ వైసీపీ ఓటమి ఖాయం

విశాలాంధ్ర - విశాఖ సిటీ : ఇప్పటివరకు మంత్రులచే తిట్టించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇక నుంచి తిట్ల దండకం బాధ్యతను జిల్లా కలెక్టర్లకు అప్పగించారని తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ ఆరోపించారు. వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులకు ఇచ్చే పెన్షన్లలో నూటికి 30 శాతం వరకు కోత విధించారని ఆరోపించారు. వీజేఎఫ్ ప్రెస్ క్లబ్ లో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అన్యాయంగా పెన్షన్ తొలగించడం ప్రశ్నించే వారిపై ప్రత్యేకంగా తిట్టే కార్యక్రమం చేపట్టాలని కలెక్టర్లకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పురమాయించారని అన్నారు. ప్రజాస్వామ్య చరిత్రలో ఎన్నడూ లేని విధంగా కలెక్టర్ల వ్యవస్థను దుర్వినియోగపరిచే ప్రయత్నం చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి ఈనెల 29వ తేదీన నర్సీపట్నంకి ఎందుకు వస్తున్నారో చెప్పాలి, రాష్ట్ర ఏకైక రాజధానిగా అమరావతిని ప్రకటించాలి అన్నారు. ఏది ఏమైనప్పటికీ వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇప్పటికైనా తన తీరుని మార్చుకోకపోతే వచ్చే ఎన్నికలలో 175 కి 175 స్థానాల్లోనూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓటమి చెందడం ఖాయమని జోస్యం చెప్పారు. విలేకరుల సమావేశంలో తెలుగుదేశం నాయకులు బోడేపూడి దొరబాబు, దువ్వి పరమేశ్వరరావు, దబ్బాడ వెంకట రమణ పాల్గొన్నారు.

## తలారిసింగి ఆశ్రమ వసతిగిరిజన విద్యార్థి మృతి

విశాలాంధ్ర - పాడేరు : అల్లూరి జిల్లా కేంద్రంలోని ఐటిడిఎ కార్యాలయంనికి కూతవేటు దూరంలో వున్న స్థానిక తలారిసింగి ప్రభుత్వ గిరిజన సంక్షేమ పాఠశాల వసతి గృహంలో 8వ తరగతి చదువు చున్న విద్యార్థి సొండా ధోని బుధవారం ఉదయం 5 గంటల ప్రాంతంలో తీవ్ర అశ్వస్థకు గురి అవ్వడంతో హుటా హుటిన పాడేరు జిల్లా ఆసుపత్రికి తరలించడంతో వైద్యులు స్పందించి వైద్య సేవలు అందించే క్రమంలోనే విద్యార్థి మృతి చెందాడు.తల్లిదండ్రులు, గిరిజన ప్రజా సంఘాలు ఆందోళన వరుసగా గిరిజన ఆశ్రమ వసతి గృహాలు విద్యార్థులు మరణిస్తున్న ప్రభుత్వ ఉన్నతాధికారులు, ఐటీడీఏ పీవో కనీసం స్పందించటం లేదని, విద్యార్థుల వరుస మరణాలకు ప్రభుత్వ నిర్లక్ష్యమే ప్రధాన కారణమని ఆరోపించారు. వసతి గృహాల్లో విద్యార్థులు మరణాలను అరికట్టేందుకు చర్యలు చేపట్టకుండా, ఐటిడిఎ పివో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. వసతి గృహాల్లో విద్యార్థుల ఆరోగ్య పర్యవేక్షణకు ఆరోగ్య కార్యకర్తలను నియమించాలని డిమాండ్ చేశారు.విద్యార్థి కుటుంబానికి నష్ట పరిహారం ఇవ్వాలని, 10 లక్షలు చెల్లించాలని, ప్రభుత్వ ఉగ్యోగ ఇవ్వాలని డిమాండ్ చేశారు.విద్యార్థి చనిపోయినందుకు గాను ఉపాధ్యాయలు మృతి చెందిన విద్యార్థి తల్లిదండ్రులకు నష్ట పరిహారం కింద లక్ష రూపాయలు ఇవ్వటానికి ఒప్పంద కుదుర్చుకున్నారు.

## విద్యార్థులకు ట్యాబ్లు పంపిణీ

విశాలాంధ్ర - యస్. రాయవరం : మండలంలోని పలు పాఠశాలల్లో 8 తరగతి విద్యార్థులకు ట్యాబ్లు పంపిణీ చేశారు. బుధవారం యస్. రాయవరం, ఉప్పరాపల్లి, చిన్నగుమ్ములూరు, గ్రామాల్లో జెడ్పీటీసీ కాకర దేవి, ఇన్ చార్జ్ ఎంపీపీ కోన లోవ లక్ష్మి చేతులు మీదుగా అందజేశారు, తిమ్మాపురం గ్రామంలో సర్పంచ్ కర్రి సత్యనారాయణ, అందజేశారు. పెద ఉప్పలం లో స్కూల్ చైర్మన్ పినపాత్రుని గణేష్ చేతులు మీదుగా పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ కొణతాల ఉమాదేవి, వైసీపీ మండల కన్వీనర్ కొణతాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# సహజ వనరులు దోచుకుపోవాలని చూస్తే ఉద్యమం తప్పదు

## పాడేరు నియోజకవర్గ తెదేపా ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి

విశాలాంధ్ర - చింతపల్లి : మన్య ప్రాంతంలో సహజ సిద్ధంగా ఉన్న వనరులను గిరిజన చట్టాలు, హక్కులకు వ్యతిరేకంగా ప్రభుత్వాలు నిర్ణయాలు తీసుకుని దోచుకుపోవాలని చూస్తే తెలుగు దేశం పార్టీ గిరిజనుల నిలిచి ఉద్యమిస్తుందని తెలుగుదేశం పార్టీ పాడేరు నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ శాసన సభ్యురాలు గిడ్డి ఈశ్వరి అన్నారు. ఆ పార్టీ మండల అధ్యక్షుడు కిల్లో పూర్ణ చంద్రరావు అధ్యక్షతన స్థానిక గిరిజన ఉద్యోగ భవనంలో నిర్వహించిన పార్టీ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఆ పార్టీ నియోజక వర్గ పరిశీలకుడు రాజమండ్రి నారాయణ తో విచ్చేసిన ఆమె ముందుగా మండలకేంద్రంలో పార్టీ శ్రేణులతో కలసి ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అంటూ వారపు సంతలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పార్టీ శ్రేణులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం తన తండ్రి దివంగత వైయస్ రాజశేఖర రెడ్డి తీసుకువచ్చిన బాక్సైట్ భూతాన్ని రద్దు చేస్తున్నట్లు ప్రకటించి గిరిజనులను నమ్మించి నేడు యర్రవరం హైడ్రో పవర్ ప్రాజెక్టుకి చీకటి ఒప్పందాలు చేసుకుందని వారు ఆరోపించారు. తెదెపా ఎమ్మెల్సీ అభ్యర్థిగా గాడు చిన్న కుమారిని నియోజకవర్గంలో అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని అన్నారు. గ్రూపు రాజకీయాలు చేస్తే సహించేది లేదనిఅదనేత చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని, పాడేరు నియోజక వర్గంలో నెలకొన్న సమస్యలపై చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని నారాయణ అన్నారు హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణాన్ని స్థానిక గిరిజనులు ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. స్థానిక ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ఎంపీ గొడ్డేటి మాధవి చీకటి ఒప్పందాలపై గిరిజనులకు సమాధానం చెప్పాలి అని డిమాండ్ చేశారు. హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణం నిలుపుదల చేసేంతవరకు వరకు తెలుగుదేశం పార్టీ పోరాడుతుందని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మెడలు వంచైనా హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణం నిలుపుదల చేయిస్తామన్నారు. హైడ్రోపవర్ ప్రాజెక్టు నిర్మాణం పై స్థానిక వైసీపీ ప్రజాప్రతినిధులు చీకటి ఒప్పందాన్ని బయట పెట్టాలి. గిరిజనులకు గుండెకాయలాంటి జీవో నెంబర్ 3 పునరుద్ధరణ చేసి గిరిజనులకు ఉద్యోగ ఉపాధి లలో శత శాతం గిరిజనులకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీ సి సెల్ రాష్ట్ర అధ్యక్షుడు పీ గోవింద్, నాయకులు లక్ష్మణ రావు, జ్యానేశ్వరి, చిట్టి బాబు, శివకుమార్, సురేష్, నళిని, ఐదు మండలాలకు చెందిన పార్టీ అధ్యక్షులు, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన

విశాలాంధ్ర - ఆనందపురం : పోలీస్ శాఖ ఆదేశాలు మేరకు ఆనందపురం ట్రాఫిక్ ఎస్ఐ రఘురాం ఆధ్వర్యంలో ప్రజలకు ప్రమాదాలపై అవగాహన కల్పించడం కొరకు ఆటోపై మైక్ అనౌన్స్ చేస్తూ బుధవారం నాడు మండలంలో ఆనందపురం, బోని, గొట్టిపల్లి, చందక, వెంకటాపురం పరిసర ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు ప్రమాదాలపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల నుంచి విశాఖకు వెళుతున్న ప్రతి ఒక్కరు కూడా ట్రాఫిక్ నియమాలను పాటించాలని విద్యార్థులకు 18 సంవత్సరాల దాటిన తరువాత మాత్రమే వాహనాలను నడపాలని వాహనాలు నడపటానికి ప్రభుత్వ అనుమతి అయిన( లైసెన్స్) తప్పనిసరని ద్విచక్ర వాహనం నడిపే వ్యక్తి హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలోపోలీస్ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

## స్వర్గీయ ద్రోణంరాజు చిరస్మరణీయుడు

విశాలాంధ్ర - పెందుర్తి : స్వర్గీయ ద్రోణంరాజు సత్యన్నారాయణ సమా జంలో చిరస్మరణీయంగా నిలిచి పోయారని జీవీఎంసీ 95వ వార్డు కార్పొరేటర్ ముమ్మన దేముడు అన్నారు. ద్రోణంరాజు 17వ వర్థంతి సందర్భంగా ముమ్మన దేముడు, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వర్గీయ ద్రోణంరాజు ఏ పదవి చేపట్టినా, ఆ పదవికి వన్నె తెచ్చారని, ఆయన చేసిన అభివృద్ధి పనులు స్థిరస్థాయిగా నిలిచాయన్నారు. ఆ మహానేత అడుగు జాడల్లో నడుస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు ముచ్చకర్ల దారప్ప, దారపు అప్పారావు, ముక్క రాము, మెంటి సూరిబాబు, వెంకటరావు, రాపర్తి వాసు, సాంబ, దాలినాయుడు, సన్యాసిరావు, తదితరులు పాల్గొన్నారు.

## గిరిపుత్రుల్లో విజ్ఞానానికి, ప్రతిభకు కొదవలేదు : కాంతిలాల్ దండే

విశాలాంధ్ర - పాడేరు : గిరిజన విద్యార్థుల్లో విజ్ఞానానికి ప్రతిభకు కొదవలేదని క్రమ శిక్షణ విలువలతో కూడిన విద్యను అందిచాలని గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే అన్నారు. స్థానిక తలారిసింగి గిరిజన సంక్షేమ ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో బుధవారం నిర్వహించిన ఐటిడి ఏ స్థాయి గిరివిజ్ఞాన సంబరాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు గిరిపుత్రులకు ప్రేమగా బోధిస్తే గురువులను మించిపోతారని అన్నారు. గురువులు బ్రహ్మ స్వరూపులని విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను వెలికి తీయాలని సూచించారు. గత ఏడాది గిరి విజ్ఞాన సంబరాల నిర్వహణపై మంచి ప్రతి స్పందన వచ్చిందని చెప్పారు. గిరి విజ్ఞాన సంబరాలు రాష్ట్ర స్థాయిలో నిర్వహించడానికి కృషి చేస్తా. నన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమ్మ ఒడి, వసతిదీవెన, విద్యాదీవెన, గోరుముద్ద వంటి కార్యక్రమాలను నిర్వహిస్తోందన్నారు. బైజూస్తో ఒప్పందం చేసి వర్చువల్ విధానంలో నిష్ణాతులైన ఉపాధ్యాయులతో బోధన అందిస్తున్నారని చెప్పారు. విద్యార్థులకు ట్యాబ్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. గిరిజన విద్యార్థులు అత్యంత ప్రతిభను కనబరుస్తున్నారని చెప్పారు. ఐటిడి ఏ ప్రాజెక్టు అధికారి రోణంకి గోపాల క్రిష్ణ మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థుల మధ్య జ్ఞాన పంపిణీ అనే అంశంతో గిరి విజ్ఞాన సంబరాలు 2022 ను నిర్వహిస్తున్నామన్నారు. డిసెంబరు 5న స్కూల్ కాంప్లెక్స్ స్థాయిలోను, 22 న జోనల్ స్థాయిలోను గిరి విజ్ఞాన సంబరాలు నిర్వహించడం జరిగిందన్నారు. 28వ తేదీ నుండి 30 వతేదీ వరకు ఐటిడి ఏ స్థాయిలో గిరి విజ్ఞాన సంబరాలు నిర్వహించడం జరుగుతోందన్నారు. 1100 వందల మంది విద్యార్థులు 577 ప్రాజెక్టులను ప్రదర్శిస్తున్నారని చెప్పారు. ఏడు రకాల క్రీడలను నిర్వహిస్తున్నామని 1800 మంది విద్యార్థులు పాల్గొంటున్నారని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం నిధులు రూ.2 కోట్ల 97 లక్షలతో 650 డిజిటల్ క్లాసు రూంలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ముదుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. బాలికల నృత్య ప్రదర్శ నలు, కొయ్యూరు విద్యార్థుల మలకంబ ప్రదర్శనలు తిలకించారు. అనంతరం విద్యార్థుల ఏర్పాటు చేసిన ప్రదర్శనను తిలకించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ జాయింట్ కలెక్టర్ జె. శివ శ్రీనివాసు, సబ్ కలెక్టర్ వి. అభిషేక్, డిఇఓ డా.పి రమేష్, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఐ. కొండల రావు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.